# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 06, మే 2024 — 16 పేజీలు






8 పేజీలో

# ప్రభుత్వ దవాఖానాలు ముద్దు.. ప్రైవేట్ దవాఖానాలు వద్దు

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఆధునిక పరికరాలు**

**గర్భిణులు జాగ్రత్త వహించాలి**

**శిశువుకు తల్లిపాలు శ్రేయస్కారం**

**సాధారణ ప్రసవాలు పెంచే దిశగా విస్తృతంగా అవగాహన**

**జిల్లా డియంహెచ్‌వో కళావతిబాయి**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

ప్రభుత్వ ధవాఖానాలు ముద్దు.. ప్రైవేట్ దవాఖానాలు వద్దు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధాకారిణి కళావతిబాయి అన్నారు. ఆదివారం

9 పేజీలో



- అభ్యర్థుల ప్రచారంలో ముందున్నా ఆదరణ అంతంతే..
- చేరికలతో పాత క్యాడర్‌లో నిస్తేజం
- ప్రచార యాత్రకు స్పందన కరువు
- సమీకరణ విషయమై స్థానిక నేతలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు
- జనాలను రప్పించేందుకు ఒక్కొక్కరికి రూ.200 ఇస్తున్న నేతలు

# "క్యాడర్"




*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. పార్టీకి ఆయువుపట్టులాంటి క్యాడర్ మాత్రం ప్రచారం పాల్గొనడానికి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు గుస గుసలు వినబడు తున్నాయి. ఇనాళ్లు ఎవరితోనైతే పోరాడామో తిరిగి వారితోనే పార్టీ కార్య క్రమాలు పంచు కోవాడానికి తీవ్ర నిరాశకు గురువు తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీ పాత కేడర్‌లో మాత్రం ఆందోళన నెలకొంది. దీంతో అభ్యర్థులు ప్రచారంలో పడరాని పాట్లు పడుతున్నారు.

**క్యాడర్‌లో ఆందోళన..**

ఇన్ని రోజులు పార్టీని నమ్ముకుని కేసులకు, బెదిరింపులకు భయపడకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన క్యాడర్‌ను ప్రధాన పార్టీ అభ్యర్థులు విస్మరిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, బీజేపీ ఆభ్యర్థి అరూరు రమేష్ బీఆర్ఎస్ నుంచి రావడంతో వారి వెంట వచ్చిన నాయకులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయా పార్టీల క్యాడర్ ఆరోపిస్తున్నారు. అంతేగాక అధిష్టానం కూడా రెడీమేడ్ నాయకులను ప్రోత్సహిస్తూ వారికే పదవులు కట్టబెట్టడంపై పాత క్యాడర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేమూ జీవిత కాలం కార్యకర్తలుగానే మిగిలిపోవాలా అంటూ నిలదీస్తున్నారు. ఇన్‌స్టెంట్ గెలుపు కోసం రెడిమేడ్ నాయకుల వైపు అధిష్టానం చూడడాన్ని తప్పుపడుతున్నారు.

**అభ్యర్థులకు సవాల్..**

పాత, కొత్త క్యాడర్ మధ్య భేదాభిప్రాయాలతో అభ్యర్థులు తీవ్ర సంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రచార యాత్రకు ఎండ తీవ్రతతో జనాల రాక పోవడం, మరోవైపు ఉన్న కొద్ది పాటి క్యాడర్‌లో వర్గపోరు ఉండడంతో అభ్యర్థులు లోలోపల బాధపడుతున్నట్లు సమాచారం. అలాగే కొద్దిపాటి నాయకుల్లో రెండు మూడు గ్రూపులుండడంతో ఏ గ్రూపును దగ్గర తీస్తే ఏ గ్రూపు దూరం అవుతుందనే భయంతో అభ్యర్థులు సతమత మవు తున్నారు.

**జనాలకు టోకెన్లు..**

క్యాడర్ లేక సభలు, సమావేశాలు వెలవెల పోతున్నాయి. ఈ సమయంలో జన సమీకరణ విషయమై స్థానిక నేతలపై అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో జనసమీకరణ కోసం ఎక్కడైతే యాత్ర చేస్తారో అక్కడ స్థానిక నేతలకు టోకెన్లు ఇస్తున్నారు. సమావేశం షురూ అయిన వెంటనే జనా లకు టోకెన్లు ఇచ్చి ప్రచారం




8 పేజీలో



**అకాల వర్షంతో నేలవాలిన వరిపంటలు**

**తాడ్వాయి మండలం కాటాపురం ఏరియాలో**

**పిడుగులతో కూడిన వర్షం**

**ఏజెన్సీ గ్రామాల్లో గడ్డి గుడిసెలు**

**అతలాకుతలం**

# కుండపోత వర్షం

*మేడారం, ప్రభాతవార్త :*

ఏజెన్సీలో పిడుగులతో కూడిన వడగండ్ల వర్షం ప్రజలను భయ కంపితులను చేసింది. ఎండ ప్రభావంతో అవస్థలు పడుతూ ఇండ్లలోనే ఉంటున్నారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఉన్నట్టుండి గాలిదుమారం లేసింది. తేలిక పాటి వర్షం ప్రారంభం అయ్యి ఎడమ, కుడివైపుల నుంచి కుండపోత వర్షం రాళ్ళు కురిసాయి. ఊపిరి ఆడని విధంగా గాలి వీచింది. ఇండ్లలోని వారు తలుపులు తెరిచి చూడగా గాలిదుమారం, పిడుగులు, రాళ్ళ వర్షం కురుస్తుంది. దీంతో ప్రజలందరూ ఇండ్ల నుంచి బయటకు రాకుండా భయాందోళనకు గురయ్యారు. వర్షం కురవడంతో కరెంటు పోయి, మధ్యాహ్నమే కారు చీకటిగా నెలకొంది. ఏమి జరుగు తుందో తెలియని పరిస్థితి నెలకొంది. 3నుంచి 4 గంటల వరకు రాళ్ళతో కూడిన పిడుగుల వర్షం కురవడంతో రోడ్లపై వరద నీరు కురిసింది. గ్రామాల్లో అక్కడక్కడ గడ్డి గుడిసెలు అతలాకుతలం అయ్యాయి. గుడిసెల నుంచి బయటకు వచ్చి కేకలు వేయసాగారు. చలి పిడుగులు చెట్లపై వేయడంతో మొదలు నుంచి చివరి వరకు మంటలు లేసాయి. సమీప ఇండ్ల



4 పేజీలో

# చలివాగులో ఇసుక దొంగలు

**జోరుగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా**

**అడుగంటుతున్న భూగర్భ జలాలు**

**కన్నెత్తి చూడని రెవెన్యూ శాఖ అధికారులు**

*పరకాల- ప్రభాతవార్త*

అనుమతుల్లేకుండా పట్టపగలే దోచుకుపోయేది కొందరు రాత్రి వేళల్లో దొంగనంగా దోచుకెళ్లేవారు ఇంకొందరు. మార్గాలు ఏవైనా పరకాల చలి వాగులో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇసుక కనిపిస్తే చాలు పట్టణ సరిహద్దులు దాటిస్తున్నారు. పరకాల చలివాగు పరివాహ ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేపడుతున్నారు. కానీ అటు వైపుగా

# రైతులను ముంచిన విత్తన కంపెనీ

**నష్ట పరిహారం ఇస్తామని చేతులెత్తేశారు**

**1క్వింటాల్‌కి 50రూపాయల చొప్పున అంగీకారం**

**గత 2సంవత్సరాలుగా రోజులు గడుపుతున్న వ్యాపారి**

**ఆందోళనకు సిద్ధమవుతున్న రైతులు**

**మంగపేట మండలంలో ఆలస్యంగా వెలుగులోకి**

మంగపేట మే5, ప్రభాతవార్త

ములుగు జిల్లాలో నాశిరకం ధాన్యం విత్తనాలను రైతులకు అంటగట్టి అవి దిగుబడి తగ్గడం, కల్తీ విత్తనాలు కలవడం, ఒకే సారి కంకులు రాక పోవడంతో నష్ట పోయామని గమనించిన రైతులు సంబందిత వ్యాపారిని నిలదీయడంతో ఆయన నాకు ఎటువంటి సంబంధం లేదని విత్తనాల కంపెనీదే సంబందం అని తెలపడంతో రైతులందరూ ఆందోళన సిద్ధం కావడంతో ఆవ్యాపారి విత్తన కంపెనీకి రైతులతో కలిసి వెళ్ళి మాట్లాడారు. ఆసమయంలో రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని కంపెనీ వద్ద ఆందోళనకు దిగారు ఒక దశలో పస్రా పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయడానికి సిద్దమవడంతో ఎట్టకేలకు మంగపేట మండలానికి చెందిన వ్యాపారికి నష్ట పరిహారం ఇస్తామని అతను మీకు ఇస్తాడని కంపెనీ వారు చెప్పడంతో ఆసమస్య అప ్పటి వరకు ముగిసినట్టైంది.ములుగు జిల్లా చల్వాయికి చెందిన ఓవిత్తన కంపెనీ వారు మంగపేట మండలంలోని ఒక వ్యాపారి కలిసి రైతులకు నాశిరకం విత్తనాలను అంట గట్టారు. అయితే విత్తనాలకు కూడా ఆవ్యాపారి డబ్బులు వసూళ్ళు చేశారని రైతులు తెలుపుతున్నారు. నాశిరకం విత్తనాలతో దిగుబడులు తగ్గడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారని రైతులు ఆరోపిస్తున్నారు. అయితే గత 2సంవత్సరాల క్రితం రైతులకు విత్తన కంపెనీ వాళ్ళు సంబందిత వ్యాపారికి వ్రాత పూర్వకంగా నష్ట పరిహారం ఇస్తామని పేపరు వ్రాసి గుట్టు చప్పుడు కాకుండా తంతంగాన్ని ముగించారు. అయితే కంపెనీ వారితో రైతులకు సంబంధం లేదని అంతా నాదే భాధ్యత అని సదరు వ్యాపారి రైతులకు నమ్మ బలకడంతో దానిని నమ్మిన రైతులు డబ్బులు వస్తాయని సంతోష పడ్డారు. రైతులు పంట దిగుబడి బారీగా తగ్గి నష్ట పోయారు. అయితే ఆవ్యాపారి ఆరైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి 1క్వింటాల్‌కి రూపాయలు 50అదనంగా కలిపి ఇస్తానని తెలిపి వారికి ఇవ్వలేదు ఈవిషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. అయితే గత 2సంవత్సరాలుగా ఆరైతుల పండించిన ధాన్యాన్ని తనకు ఇస్తేనే డబ్బులు ఇస్తానని వారికి తెలిపితే నిజమే డబ్బులు వస్తాయనే ఆశతో రైతులు పండించిన ధాన్యాన్ని సదరు వ్యాపారికి ఇస్తూ వస్తున్నారు. రైతులు నష్ట పోయిన పంటకు మాత్రం డబ్బులు ఇవ్వడం లేదని రైతులు తెలుపుతున్నారు. సుమారు 150ఎకరాల్లో రైతులు నాశిరకం విత్తనాలు తీసుకుని సాగు చేశారు. పంట దిగుబడి బాగా తగ్గింది వరి కంకులు ఒక్క సారి రాకుండా రెండు, మూడు సార్లు రావడం, కంకి చిన్నగా రావడంతో రైతులు తీవ్రంగా నష్ట పోయారు. అయితే విత్తన కంపెనీ వాళ్ళు సదరు వ్యాపారికి నష్ట పరిహారం క్రింద డబ్బులు ఇచ్చారని వ్యాపారి తమకు తెలిపారని రైతులు తెలిపారు. వ్యాపారి కూడా రైతులకు డబ్బులు వచ్చాయని ఇస్తానని తెలిపారని వారు పేర్కొన్నారు. అయితే అదిగో ఇస్తా ఇదిగో అంటూ గత 2సంవత్సరాలుగా నష్ట పరిహారం డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవ్యాపారి కాలం గడుపుతున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం డబ్బులు ఇవ్వాలని లేకుంటే విత్తన కంపెనీపైనా, సదరు వ్యాపారి పైనా జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.

# జమ్మికుంట రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఆదివారం ఉదయం జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నెంబర్ 1 పై ఒక గుర్తు తెలియని వ్యక్తి (50-60) మృతి చెందినట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని, మృతుడు అనారోగ్యం వలన గానీ, వడదెబ్బ వలన గానీ మృతి చెంది ఉండవచ్చునని ఆయన తెలిపారు. మృతుడు శవం జమ్మికుంట గవర్నమెంట్ హస్పటల్ మార్చురీలో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు. రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి సంబంధించిన వివరాలు ఎవరికైనా ఏమైనా తెలిసినచో ఫోన్ నెంబర్లు 9949304574, 8712658604 కి సమాచారం అందించాలని ఆయన కోరారు.

# ఎండ తీవ్రత తట్టుకోలేక మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి ఆదర్శ కాలనీలో మూడెడ్ల రాజయ్య (50) అనే మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఇల్లందకుంట మండలంలోని చిన్నకోమటి పల్లి గ్రామానికి చెందిన మూడేడ్ల రాజయ్య ఆరోగ్యం బాగాలేక మతి స్థిమితం కోల్పోయి ఊరూరా తిరుగుకుంటూ బిక్షాటన చేసుకుంటూ ప్లాస్టిక్ బాటిల్ ఎరుకుంటూ జీవించేవాడని, గత వారం రోజుల నుండి ఇంటి దగ్గర నుండి వెళ్ళిపోయి ఆదివారం కొత్తపల్లిలో ఆదర్శ కాలనీలో గల రైల్వే ట్రాక్ పక్కన ఎండ తీవ్రత కు చనిపోయి పడి ఉన్నాడని తన తమ్ముడు ఆచయ్యకు తన అన్న కొడుకు శేషు తెలుపగా జమ్మికుంటలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి చూడగా డాక్టర్ చనిపోయాడని చెప్పగా వారు దరఖాస్తు ఇవ్వగా జమ్మికుంట సిఐ వరగంటి రవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**- మాజీ మంత్రి హరీష్ రావు**

చందుర్తి, ప్రభాతవార్త.

ఆరు గ్యారెంటీల పేరిట రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, అబద్దపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మార్పు తీసుకు వస్తామంటే ప్రజలు నమ్మి మోసపోయారని అన్నారు. కెసిఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు 24గంటల కరెంట్ ఉండేదని, ఇప్పుడు కరెంట్ కోతలు తలెత్తు తున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కెసిఆర్ కిట్టు కూడా ఇవ్వడం లేదని అన్నారు. గ్రామాల్లో తాగునీటి, సాగునీటి కష్టాలు తలెత్తుతున్నాయని అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ కూడా రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో నిత్యావసర ధరలు కూడా తీవ్రంగా పెరిగాయని అన్నారు. 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. రైతులకు రెండు లక్షల రుణ మాఫీపై మాట తప్పారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్టు వేసి మరో నాటకానికి తెర దింపుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా వదలడం లేదని అన్నారు. వినోద్ కుమార్‌ను గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. బండి సంజయ్ ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. బిజెపి బిడి కార్మికులను కూడా మోసం చేసిందని అన్నారు. సమస్యలపై నిలదీస్తే ఉద్యమ నేత కెసిఆర్ పేగులను మెడలో వేసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు. ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ మనోహరాబాద్ రైల్వే లైన్‌కు కృషి చేశానని అన్నారు. బిజెపి ఎన్నడూ రైతుల కోసం ఆలోచించిన పాపాన పోలేదని అన్నారు. ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్‌ను మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి ఛైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, మాజీ జడ్పి ఛైర్ పర్సన్ తుల ఉమా, టిఆర్ఎస్ పార్టీ వేములవాడ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు, ఎంపిపిలు భైరగోని లావణ్య, గంగ స్వరూప, బిఆర్ఎస్‌నాయకులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందినప్రజలు పాల్గొన్నారు.



# యువకులకు క్రీడా దుస్తుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రానికి చెందిన మండల క్రికెట్ టీమ్‌కు జడ్పిటిసి నాగం కుమార్ ఆదివారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. మండల క్రికెట్ క్రీడా టీం వేసవి కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా టోర్నమెంట్‌లో పాల్గొంటుండగా, జడ్పిటిసి కుమార్‌క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ యువకులు వేసవి కాలంలో క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. చందుర్తి క్రీడాకారులు జిల్లా స్థాయిలో రాణించాలని అన్నారు. ఈకార్యక్రమంలో క్రీడాకారులు నక్క యాకుబ్, అక్షయ్, సాయి, సంతోష్, బబ్బులు, పవన్, మహేష్ తదితరులున్నారు.

# ముత్తారం ఎంపిపి వేదింపులపై రైతు ఫిర్యాదు

మంథని - ప్రభాతవార్త



మంథని డివిజన్‌లోని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య తనను వేధింపులకు గురిచేస్తున్నాడని మండలం లోని సీతంపేట గ్రామానికి ఆన్నం రాజమల్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన భూమిలో తాను వ్యవసాయం చేయకుండా ఎంపిపి అడ్డు పడుతున్నాడని హైకోర్టు ఆదేశాలు ఉన్నను తనపైన ఎంపిపి కేసు పెట్టి వేదిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. తననుండి కొంత నగదును అప్పుగా తీసుకున్న ఎంపిపి తనకు తిరిగి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. అప్పు అడిగితే బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులు తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# పుట్టెడు దు:ఖంలో నీట్ పరీక్షకు హాజరు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన బత్తుల భూమయ్య కూతురు అక్షయపుటెటుడుదు:ఖంగా సైతం ఆదివారం మధ్యాహ్నం జరిగిన నీట్ ప్రవేశ పరీక్షకు హాజరైంది. వెల్గటూర్ మండలంలో పార్లమెంట్ ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిగా విధులు నిర్వహించి తీవ్రమైన ఎండ వేడిమివల్ల వడదెబ్బకు గురై శనివారం ఆయన మృతి చెందినవిషయం విదితమే. చిన్నప్పటి నుంచి తన చిన్నారుల చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న భూమయ్య ఆదివారం తనకు సెలవు కలిసి వస్తుందని తాను దగ్గరుండి తీసుకెళ్దామని ఉద్దేశంతో ఆదివారం ప్రవేశ పరీక్ష షెడ్యూల్ ఎంపిక చేసుకున్నారు. కానీ ఆ పరీక్షకుఒకరోజుముందే తండ్రి భౌతికంగా దూరం కావడం ఆ చిన్నారిని తీవ్రంగా కలిచి వేసింది. అయినప్పటికి తాను డాక్టర్ కావాలని తన తండ్రిఒకలక్ష్యం కోసం పుట్టెడు దు:ఖాన్ని దిగమింగుకుని ఆత్మ విశ్వాసంతో పరీక్షకు హాజరైంది.

# అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన యువకుడు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం నూకపల్లి డబుల్ బెడ్ రూం సమీపంలో చిన్న గుడిసె వేసుకొని జీవిస్తున్న సత్తవ్వ అనే మహిళ తీవ్ర అనారోగ్యం కారణంగా ఆదివారం మరణించగా విషయం తెలుసుకున్న మండలం లోని నూకపల్లి గ్రామానికి చెందిన మిస్త్రీ శ్రీనివాస్ మానవత్వంతో ముందుకు వచ్చి శవానికి అంత్యక్రియలను జరిపించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి జన్మదిన వేడుకలు

రేగొండ, మే 5, ప్రభాతవార్త



మండలంలో ఆదివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఇందిరమ్మ విగ్రహం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్ మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. బాణా సంచా కాల్చి, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు రహీం పాషా, మండల కోఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దాట్ల రాజేందర్, నాయకులు ఏనుగు లింగారెడ్డి, యాకుబ్ పాషా, పెండెల శంకర్, మైస వీరస్వామి, మెరుగు కిరణ్, బాల్ల రాజిరెడ్డి, శ్రీపతి నాగరాజు, సంకెండ్ల నరేష్, బిక్యానాయక్, మేకల రాజు, చల్ల రాజు, అశోక్, దుంపేటి పోషాలు, మైస సృజన్, యూత్ నాయకులు మాడగాని నరేష్, రొంటాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల సొసైటీ డెరెక్టర్ రమేష్ రెడ్డి పై అనార్హత వేటు

**-సహకార చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల వ్యాపారం**

**-ఉత్తర్వులు జారీ చేసిన డిసిఓ శైలజ**

మల్హర్‌రావు,మే 5, ప్రభాతవార్త



మండలంలోని తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ గా కొనసాగుతున్న వల్లెంకుంట గ్రామానికి చెందిన బొమ్మ రమేష్ రెడ్డి ని ఆ పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ జిల్లా సహకార అధికారి శైలజ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డిసిఓ మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాల నుండి తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గంలో సభ్యుడై ఉండి సహకార చట్టానికి విరుద్ధంగా ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ మరియు డిసిఎంఎస్ కల్లాలను నిర్వహిస్తు సొసైటీకి వచ్చే కమిషన్ కు గండి కొడుతూ అట్టి కమిషన్ ను తన సొంత ఖాతాలోకి మళ్ళించుకుంటున్నాడంటూ సొసైటీ చైర్మన్ చెప్యాల రామారావు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో రమేష్ రెడ్డి పై పూర్తి దర్యాప్తు నిర్వహించి అనార్హత నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు.

## వన్యప్రాణుల కోసం విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తప్పవు

**-కాటారం ఎస్సై మ్యాక అభినవ్**

కాటారం, మే 5, ప్రభాతవార్త

వన్యప్రాణుల కోసం విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తప్పవని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు. ఆదివారం మండలంలోని ప్రతాపగిరి గ్రామంలో అటవీ, విద్యుత్ సిబ్బంది తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్గాడుతూ.. అటవీ జంతువుల కోసం విద్యుత్ తీగలు అమర్చడం చట్టరీత్యా నేరమని అన్నారు. అదేవిధంగా అడవిలో విద్యుత్ తీగలు అమర్చడం మూలంగా ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందని అన్నారు. ఇప్పటికే గ్రామాలల్లో విద్యుత్ తీగలను అమర్చే వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని అన్నారు. సదరు వ్యక్తుల వ్యవహారశైలిలో తీరు మారకపోతే వారిపై పీడీ యాక్ట్ పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా గ్రామాలల్లో ఎవరైన అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినచో వెంటనే చర్యలు చేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వారితో పాటు పోలీస్, అటవీ, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బలరాం నాయక్‌ను పరామర్శించిన నాయకులు

ఇనుగుర్తి,మే 5, ప్రభాతవార్త



మానుకోట కాంగ్రేస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్ధి పోరిక బలరాం నాయక్ తల్లి లక్ష్మిబాయి శనివారం మృతిచెందగా,మండలానికి చెందిన నాయకులు వారి స్వగృహానికి వెళ్ళి లక్ష్మిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి రజిని కుమార్,గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి,చిన్నలా కట్టయ్య,కొలిపాక నారాయణ, వల్లంల మురళి,ఎల్లయ్య,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాలిబాల్ వేసవి శిక్షణాశిభిరం

ఇనుగుర్తి,మే 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జడ్పిఎచ్ఎస్ ప్రాంగణంలో జిల్లాస్ధాయి వేసవి శిక్షణా శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు పిడి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...వాలిబాల్ శిక్షణా శిభిరాన్ని గ్రామంలో ఉన్న యువత సద్వినియోగం చేసుకోవాలని,క్రీడలతో యువత మంచి లక్ష్యం,మంచి ఉద్యోగాన్ని సాదించి జీవితంలో స్ధిరపడొచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి లింగారెడ్డి,మాజీ కోచ్ సట్ల బిక్షపతి,పిఈటి కిరణ్‌కుమార్,నాగరాజు,కోచ్ ప్రణయ్‌లతో పాటు గ్రామ యువత పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమిటీ కోఆర్డీనేటర్‌గా తమ్మిడి కుమార్

ఇనుగుర్తి,మే 5, ప్రభాతవార్త



ఎలక్షన్ మేనెజ్మెంట్ కమిటీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ హైద్రాబాద్ నామినేటెడ్ పార్లమెంట్ ఎలక్షన్ మేనెజ్మెంట్ కోఆర్డీనేటర్‌గా మండలానికి చెందిన తమ్మిడి కుమార్‌ను నియమించినట్లు కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీఫ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.ఇటీవల గూడురు మండలానికి చెందిన కత్తి వెంకటస్వామిని నియమించగా ఈయన స్ధానంలో ఆదివారం తమ్మిడి కుమార్‌ను నియమించినట్లు అ ప్రకటనతో తెలిపారు.తమ్మిడి కుమార్ నియామకం పట్ల పలువురు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రామచంద్రునాయక్ జన్మదిన వేడుకలు

మరిపెడ,మే5,ప్రభాతవార్త



ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామ చంద్రునాయక్ జన్మదిన వేడుకలను ఆదివారం మరిపెడ మున్సి పాలిటి కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్‌చేయగా పార్టీ నాయకులు శాలువా, గజమాలతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యేకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## నగదు పట్టివేత

**-సీజ్ చేసిన సీఐ రాజేశ్వరరావు ఎస్సై భవాని సేన్**

కాళేశ్వరం, మే 5, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాళేశ్వరం ఆదివారం రోజున ఉదయం మహాదేవపూర్ సిఐ రాజేశ్వరరావు కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ ల స్టాటిటిక్ సర్వేరెన్స్ ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర బార్డర్ చెక్ పోస్ట్ వద్ద సర్ప్రైజ్ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మహారాష్ట్రలోని సిరోంచ నుండి కాళేశ్వరం వైపు వస్తున్న అశోక్ లీలాండ్ గత గూడ్స్ వాహానాన్ని ఆపి తనిఖీ చేయగా సుమారు. 2.94300 నగదు అంబట్‌పల్లికి చెందిన అంజి అనే వ్యక్తికి సంబందించిన నగదుగా గుర్తించి పోలీసులు విచారణ చేయగా వ్యాపార నిమిత్తం తీసుకెళ్తున్నానని పోలీసులకు తెలుపగా సరియైన ఆధారాలు నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేశారు. సిఐ రాజేశ్వరరావు ఎస్సై భవాని సేన్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ గడువు దగ్గర పడుతుండడంతో బార్డర్ చెక్ పోస్ట్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని వివాహ కార్యక్రమాలు వ్యాపారాలు చేసుకునే వారు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 50,000 రూపాయలకు మించి తీసుకెళ్లేవారు సరైన పత్రాలు వెంట ఉంచుకోవాలని ఈ విషయాన్ని ప్రజలు గమనించి పోలీసులకు సహకరించాలని కోరారు.వారి వెంట సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారు.

## పార్టీ వీడిన బిఎస్పి మండల అధ్యక్షుడు

**-త్వరలో భవిష్యత్ కార్యచరణ**

**-గుగ్గిళ్ళ రాజ్ కుమార్**

మల్హర్‌రావు,మే 5, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన బిఎస్పి మండలాధ్యక్షుడు గుగ్గిళ్ళ రాజ్ కుమార్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈ సందర్బంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ఇంచార్జి అట్టెం రమేష్ ముదిరాజ్ మరియు నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్, జిల్లా కోశాధికారి కందుగుల రాజన్నలతో కలిసి బిఎస్పి పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నట్లు తెలిపారు.త్వరలో భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని రాజ్ కుమార్ తెలిపారు.

## వడదెబ్బతో వృద్దురాలు మృతి

రేగొండ, మే 5, ప్రభాతవార్త

ఎండ వేడిమికి తట్టుకోలేక వృద్దురాలు మృతి చెందిన సంఘటన రేగొండ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు,మృతురాలి బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పోడేటి రామక్క (75) ఇంటి వద్దనే ఉంటుంది వారం రోజులుగా ఎండ వేడిమికి తట్టుకోలేక అస్వస్థకు గురై మృతి చెందినట్లు మృతురాలు బంధువులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# ఆలయాల ఆస్తులను పరిరక్షించుకోవాలి

### -43 రిజిస్ట్రేషన్‌లను అప్డేట్ చేసుకోవాలి

*నర్సంపేట, మే 5, ప్రభాతవార్త*

ఆలయాలకు దాతలు అందజేసిన భూముల ఆస్తులను పరిరక్షించుకోవాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మహబూబాబాద్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత కోరారు. నర్సంపేట డివిజన్ పరిధిలోని దూప దీప నైవేద్యం పథకం దేవాలయాల అర్చకులతో నర్సంపేటలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో ఆవరణంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత మాట్లాడుతూ 43(10) రిజిస్ట్రేషన్ మార్పు చేర్పుల గురించి ల్యాండెడ్ ప్రాపర్టీస్ ఉన్న ఆలయాలకు బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయడం గురించి, రిజిస్ట్రేషన్ అయ్యి పబ్లికేషన్ కానటువంటి ఆలయాలను పబ్లికేషన్ చేయుటకు గాను సంబంధించిన సమాచారం అర్చకుల వద్ద నుండి తీసుకోవడం జరిగిందన్నారు. ఆలయాలకు సంబంధించిన వ్యవసాయ భూములు, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అర్చుకులతో సహా అందరిపై ఉందన్నారు.



ఆలయాల రిసిస్ట్రేషన్ పూర్తయిన తరువాత ఆలయాలకు సమకూరిన ఉత్సవ విగ్రహాలతో పాటు ఆభరణాలు, సమకూరితే వాటిని అప్డేట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి సందనం కవిత, దూపదీప నైవేద్య పథకం అర్చక సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు దేవరకొండ అన్వేష్, శాస్త్రీ ఉపాధ్యక్షులు బీవీఎన్ శాస్త్రీ, సంఘం బాధునయలు, బి.సతీష్, దూప దీప నైవేద్య పథకం ఆలయాల అర్చకులు పాల్గొన్నారు.

# కులగణన చేయని మోడి ప్రభుత్వాన్ని గద్దెదించండి

### -డాక్టర్ సంగని మల్లేశ్వర్

*నర్సంపేట, మే 5, ప్రభాతవార్త*

అట్టడుగు వర్గాలు ఆర్థిక సామాజిక రాజకీయాల్లో రాణించలేకపోవడానికి కులగనన లేకపోవడమే కారణమని 2014 ఎన్నికల వల్లే వేసిన మోడీ దశాబ్ధం కాలం పాటు పరిపాలించి కులగణన చేయకపోవడం ఓబీసీలను అవమానపరచడమేనని ప్రజా సంఘాలు జేఏసీ వైస్ చైరనమన్ పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగం మల్లేశ్వర్ అభిప్రాయపడ్డారు. ఆదివారం పట్టణ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్, పూలే ఆశే సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం, సామాజిక న్యాయాన్ని సాధించుకుందాం. కేంనరదంలో మార్పు కోసం ఓటేద్దాం అనే రెండు పేజీల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడుతూ మోడి ప్రభుత్వానికి ముందు చూపు లేని కారణంగా 70 శాతం ఉన్న దేశ సంపద ఉన్నత స్థాయిలోని 10 శాతం ప్రజలకు మానరతమే దక్కి, 80 కోట్ల పేద ప్రజలు ఆర్థిక సంక్షేమంలో చిక్కిపోయినారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గద్దెనెక్కిన మోడి పాలన కాలంలో 30 కోట్ల మంది యువకులు నిరుద్యోగులుగా మారడానికి బిజెపి కారణం కాదా అని ప్రశ్నించారు. మోడి సర్కార్ పాలనలో సామాన్యుని జీవనయానంలో డిజిల్, పెట్రోల్, గ్యాస్, ఉప్పు, పప్పులపై జిఎస్టీ వేసి



ఉసురు తీసిందని దుయ్యబట్టారన్నారు. కులగణన చేస్తామని గద్దెనెక్కిన మోడి సర్కార్ పాలనలో సామాన్యుని జీవనయానంలో డిజిల్, పెట్రోల్, గ్యాస్, ఉప్పు, పప్పుపై జీఎస్టీ వేసి ఉసురు తీసిందని దుయ్యబట్టారు. గులగణన చేస్తామని గద్దెనెక్కిన మోడి ప్రభుత్వం ఓబీసీల కులగణన చేయకుండా దాట వేసిందని, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఓబీసీలకు కోటి 27 శాతం ఉండగా అందులో ప్రతి శాతం కూడా నింపలేదని అందుకోసం 56 శాతం ఓబీసీలు తెలంగాణ మాదిరిగానే కేంద్రంలో మార్పు కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గట్టి ఎల్లయ్య, నాయకులు అప్పని సతీష్‌కుమార్, తెలంగాణ జేఏసీ నాయకులు డాక్టర్ వంగల సుధాకర్, మేడిశెట్టి శ్రీనివాసరావు, వడ్డె కుమారస్వామి, లక్కర్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలివాగులో ఇసుక దొంగలు

### మొదటి పేజీ తరువాయి :

ఇసుక రవాణా చేపడుతున్నారు. కానీ అటు వైపుగా రెవిన్యూ శాఖ గానీ, పోలీస్ అదికారులు దృష్టి సారించకపోవడంతో అక్రమాదారులు తమదైన శైలితో అక్రమ దందాను కొనసాగిస్తున్నారు. దీనికి తోడు అధికారులకు అమ్యామ్యాలు అందుతుండడంతో వీరి వ్యాపారం మూడు టిప్పర్లు, ఆరు ట్రాక్టర్లుగా మారుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే అధికారులకు మామూళ్లు అందజేస్తూ తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఈ



తంతు అంతా అధికారులకు తెలిసే జరుగు తున్నదని అనుమానాలకు తావిస్తోంది. పట్టపగలే ఇసుక రవాణా జరుగుతున్నప్పటికి స్థానిక పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. పోలీసుల అక్రమాలను అరికట్టాల్సింది పోయి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న దళారులకు కొమ్ము కాయడంతో దళారులు రెచ్చిపోయి మూడు వేల రూపాయలు



విక్రయిస్తున్నారు. ఇసుక రవాణా అధికారులు చేతి వాటం వల్లే ఇదంతా జరుగుతుందని జనాలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులకు వారికి కావాల్సిన మూడుపులు చెల్లడంతో ఈ తంతు పట్టపగలే యథేచ్ఛగా నడుస్తుందని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. కానీ ఇసుక దళారులు మాత్రం రాత్రి పగలు అని తేడా లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక రవాణా చేపట్టడం శోచనీయమని పరకాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు నుండే ఇసుక రవాణా జరుగుతున్న స్థానిక పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం గమనార్హం. అక్రమ ఇసుక రవాణాను అరి కట్టాల్సిన సంబంధిత అధికారులు జేబులు నింపుకొంటున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియాని అరికట్టడానికి సంబంధిత అధికారులు మామూలు మత్తులో దిగకుండా వారి వృత్తికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ ఇసుక రవాణా తంతు జరు గుతున్నా సంబంధిత పోలీసు, రెవిన్యూ శాఖ అధికారులకు తెలియకుండా జరుగు తుంద అంటే పప్పులో కాలువేసినట్లే అని జనాలు ఆరోపిస్తున్నారు. అక్రమాలు జరుగుతే మాకేం మాములు వస్తే చాలు అనే దోరణిలో ఉన్నారని చెప్పువచ్చు.

# నివాళులు అర్పించిన కేంద్రమాజీ మంత్రి

*పరకాల, మే 5, ప్రభాతవార్త*

పరకాల పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ తల్లి సిరంగి యాదలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని ఆదివారం మాజీ కేంద్ర సహాయ మంత్రి ఫోన్ రాధకృష్ణ, బిజెపి పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్ పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. మాజీ కేంద్రమంత్రి వెంట పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ మేకల రాజా వీరు స్థానిక కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య బెజ్జంకి పూర్ణచారి ఓబీసీలు జిల్లా ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, సీనియర్



నాయకులు, దగ్గు విజేందర్‌రావు, పొట్లపెల్లి సుధాకర్‌రావు, మారేడు కొండ భాస్కరాచారి ముత్యాల దేవేందర్, దామ సతీష్, గునిగంటి రఘుపతి, తదితరులు ఉన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం

*కేసముద్రం రూరల్,మే5,ప్రభాతవార్త*



మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ధాన్యం, మొక్కలు తడిచి ముద్దైయ్యాయి. ఈదురు గాలులు రావడంతో చెట్లు నెల కూలాయి. మండలంలోని తాళ్లపూసపల్లి కేశవనం మద్యలో వర్షం వల్ల రోడ్లపై నీరు చేరడంతో వాహనాలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. పలు చోట్ల రాళ్ల వర్షం కురువడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో వాహనాలను దారి మళ్లించారు. పంట నష్టం జరుగడంతో రైతులు దిగాలు చెందారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# చిన్నగూడూరులో రాళ్ల వాన

*చిన్నగూడూరు,మే5,ప్రభాతవార్త*

మండలకేంద్రంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన రాళ్లవర్షం పడింది. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు పెరుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజానికానికి ఈ వర్షం కొంత ఉపశమనాన్ని ఇచ్చింది. భారీ వర్షం రావడంతో మండలకేంద్రంలోని రోడ్లన్ని జలమయం అయ్యాయి.

# ప్రాచీన ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి

### -కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతం
### -జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రరావు
### -ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు

*మల్హర్‌రావు,మే 5, ప్రభాతవార్త*



ప్రాచీన ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావులు అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీయ కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వారు కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ పరిసరాలను శిల్ప సంపదను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన ఆలయాలు ఇప్పటికి చెక్కుచెదరలేదని వందల ఏళ్ళు గడిచిన నేటికి కళాఖండాలుగా మిగిలిపోయాయన్నారు. అద్భుత రాతి కట్టడాలను భావితరాలకు అందించాల్సిన బాద్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అనంతరం అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. వారి వెంట గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి ఉన్నారు.

# పకడ్బంధీగా హోమ్ ఓటింగ్

*పరకాల, మే 5, ప్రభాతవార్త*



పరకాల మండలంలో హోంఓటింగ్ ముమ్మరంగా కొనసాగుతుందని ఆర్డీవో డాక్టర్ నారాయణ తెలిపారు. మూడవ రోజు ఆదివారం ఆయా గ్రామాల్లో హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వృద్దులు, వికలాంగుల ఇంటి వద్ద తమ ఓటు వినియో గించుకున్నారని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వృద్దులకు వికలాంగులకు ఇంటి వద్ద ఓటు వేసుకునేందుకు వెసులు బాటు కల్పించామని, అందుకు ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఈవిఎం కమిషమింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**-పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**

**-8వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలోని సింగరేణి మినీ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న ఈవిఎమ్ కమిషనింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కమిషనింగ్ చేసే ముందు ప్రతి ఈవిఎమ్ ను వివి ప్యాట్‌లను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏ ఒక్క చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా చేపట్టాలని తెలిపారు. బియూలలో అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేలా బ్యాలెట్ పేపర్ సక్రమంగా అమర్చాలని, అలాగే కంట్రోల్ యూనిట్, బాలెట్ యూనిట్ లకు ట్యాగింగ్ చేసేటప్పుడు పోలింగ్ స్టేషన్ నంబర్లను జాగ్రత్తగా పరిశీలించి సీల్ వేయాలని అన్నారు. 30 సెక్టార్లుగా విభజించి అత్యంత భద్రత, వీడియో గ్రఫీ మధ్య కమిషనింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ పత్రాలు కూర్పు సక్రమంగాద చేపట్టి, బ్యాలెట్ స్ట్రీక్ ని అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ లో అవసరమగు సంఖ్య వరకు అభ్యర్థుల గుర్తులు తదుపరి నోటా తో సహా అప్ లోడ్ చేయాలన్నారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గానికి 42 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నందున మూడు ఈవిఎం లలో పోస్టల్ బ్యాలెట్లు అప్ లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. వివి ప్యాట్ లో కొత్త పేపర్ రోల్ ని, కొత్త పవర్ ప్యాక్ ని పవర్ ప్యాక్ కంపార్టుమెంట్ లో అమర్చాలన్నారు. వివి ప్యాట్ లో సీరియల్ నెంబర్, అభ్యర్థి పేరు, సింబల్ లోడింగ్ యూనిట్ తో లోడ్ చేయాలన్నారు.



కమిషనింగ్ కి హాజరైన వివిధ పార్టీల ప్రతినిధులు కమిషనింగ్ ప్రక్రియను, సీల్ వేయు విధానాన్ని గమనించాలన్నారు. ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి కమిషనింగ్ హాల్ వరకు సిసి కెమారాల పర్యవేక్షణలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయనున్నట్లు ఆయన అన్నారు. అనంతరం భూపాలపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోస్టల్ బాలేట్ వినియోగానికి వచ్చే ఓటరు సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు ధ్రువీకరణ చేసేందుకు గెజిటెడ్ అధికారులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మొత్తం నాలుగు పోలింగ్ బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాల వారీగా పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఆర్జీ పెట్టుకున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సిబ్బంది ఎన్నికల సంగం సూచన ప్రకారం 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి వెంట తెచ్చుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రతి ఉద్యోగి ఐడి కార్డ్, ఓటర్ ఐడి, జిల్లా పేరు, పోలింగ్ స్టేషన్ నంబర్లను నిశితంగా పరిశీలించి ఏ చిన్న పొరపాటుకు తావు లేకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. 5వ తేది నుండి 8వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం ఉందని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ముగిసిన తదుపరి ఆన్లైన్ లో నమోదులు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో షామియానా, మంచినీరు, అత్యవసర వైద్య కేంద్రం వంటి మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. పోలింగ్ బూతులోకి ఓటరును క్యూలో పంపాలని, ఓటు హక్కు వినియోగం బహిర్గతం చేకూడదని, అలాగే పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్, నీళ్ల బాటిల్స్, మారణాయుదాలు నిషేదమని నిశితంగా తనిఖీ చేసి తదుపరి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తుంది

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*ఆత్మకూరు,మే5ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీలో అరచేతిలో వైకుంఠం చూపించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. అధివారం ఆత్మకూరు మండలంలోని నాగయ్యపెల్లి, అక్కెంపేట, పెద్దాపూర్, కామారం గ్రామాల బిఆర్ఎస్ పార్ట నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రానికి కాంగ్రెస్ రూపంలో దరిద్రం పట్టిందని విమర్శించారు. అరు గ్యారటిలో ఒకటి కుడా అమలు చేయలేదని నాలుగు వేల పెంన్షన్, ఉచిత కరెంట్, మహిళలకు నేలకు ఇరవై వందల భృతి, రైతులకు రుణమాఫీ, కౌలు రైతులకు రుణాలు, మహిళ పెళ్లికి తులం బంగారం, తోపాటు అనేక హామీలు ఇచ్చి వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి తిర అధికారంలోకి వచ్చాక హామీలను మరిచి మోసం చేసిన, కాంగ్రెస్‌కి ప్రజలు పాఠికి గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు నిళ్ల కోసం ఎన్నో ఇబ్బందు పడ్డరాని అప్పుడు బిఆర్ఎస్, పాలనలో ఏనాడు చెరువు ఎండిపోలేదని నేడు ఏ ఊరి చెరువు చూసిన నెరలుబారి కనిపిస్తున్నాయన్నారు, తెలంగాణ సస్య శ్యామలంగా వుండా లంటే ఒక బిఆర్ఎస్ పాఠితోనే సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షుడు సంజివరెడ్డి, బిఆర్ఎస్, నాయకులు కుమా రస్వామీ, రాజేశ్వరావు రవియాదవ్, పార్టినాయకలు కార్యకర్తలు పాల్గోన్నారు.

# కా'డర్'



*మొదటి పేజి తరువాయి*

**అభ్యర్థులకు సవాల్..**

పాత, కొత్త క్యాడర్ మధ్య భేదాభిప్రాయాలతో అభ్యర్థులు తీవ్ర సంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రచార యాత్రకు ఎండ తీవ్రతతో జనాల రాకపోవడం, మరోవైపు ఉన్న కొద్దిపాటి క్యాడర్‌లో వర్గపోరు ఉండడంతో అభ్యర్థులు లోలోపల బాధపడుతున్నట్లు సమాచారం. అలాగే కొద్దిపాటి నాయకుల్లో రెండు మూడు గ్రూపులుండడంతో ఏ గ్రూపును దగ్గర తీస్తే ఏ గ్రూపు దూరం అవుతుందనే భయంతో అభ్యర్థులు సతమతమవుతున్నారు.

జనాలకు టోకెన్లు..

క్యాడర్ లేక సభలు, సమావేశాలు వెలవెలపోతున్నాయి. ఈ సమయంలో జన సమీకరణ విషయమై స్థానిక నేతలపై అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో జనసమీకరణ కోసం ఎక్కడైతే యాత్ర చేస్తారో అక్కడ స్థానిక నేతలకు టోకెన్లు ఇస్తున్నారు. సమావేశం షురూ అయిన వెంటనే జనాలకు టోకెన్లు ఇచ్చి ప్రచారం ముగిసిన అనంతరం టోకెన్లు తీసుకొని రూ.200 చొప్పున ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. కానీ, స్థానిక నాయకత్వం, ప్రజల సహకారం లేకుండా ఏ పార్టీ మనుగడ సాధించలేరన్న విషయాన్ని మరువరాదంటూ క్యాడర్ గుర్తు చేస్తున్నారు. బలమైన క్యాడర్ ఉన్న పార్టీలే బతికి బట్టకడుతాయంటున్నారు..

## వరంగల్ వార్త

# ఆకాల వర్షం ఆపార నష్టం

*నర్సింహులపేట,మే 5, ప్రభాతవార్త*



మండలంలోని వివిద గ్రామాల్లో ఉన్నట్టుండి ఒక్కసారిగా ఆదివారం వీచిన గాలి ధూమారంతోపాటు వర్షానికి మండలంలోని రామన్నగూడెం, నరసింగపరం బంజర, ఫకీర తండాల్లో రైతులు ఎండబెట్టిన వరిదాన్యం తడిసిపొగా, చేతికందిన మిర్చి రాశుల్లో నీరు చేరి తీవ్రనష్టం వాటిల్లింది, మామిడి కాయలు గాలి నేల పాలయ్యాయి. నరింగపురం బంజర గ్రామానికి చెందిన మారుపొంగు వీరన్న ఇంటిపై కప్పులే గాలికి కొట్టుకుపోవడంతో తీవ్రంగా నష్టపోయినట్లు బాదితులు వాపోతున్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ

*రేగొండ, మే 5, ప్రభాతవార్త*



ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, అక్రమ నగదును అడ్డుకునేందుకు పోలీసులు ముమ్మారంగా వాహనాల తనిఖీ చేస్తున్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఎస్సై ఎన్ రవికుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనికి నిర్వహించారు. కార్లు, ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారులందరూ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా ఎస్సై ఎన్. రవి కుమార్ సూచించారు. డబ్బు నగదు తీసుకెళ్తే సంబందిత పత్రాలను తమతో ఉంచుకోవాలని పేర్కొన్నారు. 50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. వాహనాల తనిఖీల్లో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వడగండ్ల వానతో తీవ్ర నష్టం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*





వడగండ్ల వానతో మామిడి రైతులకు తీవ్ర నష్టం జరిగింది. మండే ఎండలతో సతమవుతమవుతున్న భూగర్భ జలాలు లేక పంట చేతికి పెట్టిన పెట్టుబడి రాక మూలిగే నక్కపై తాడి పండు పడినట్టుగా వైనంగా మారింది. భీమదేవరపల్లి మండల పరిధిలో ఉన్న వడగండ్ల వాన అకస్మాత్తుగా రావడంతో మామిడి తోటల్లోని కాయలు రాలడంతో మామిడి రైతులకు తీవ్ర నష్టం కలగడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం రైతాంగాన్ని ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని రైతులు కోరుతున్నారు. హఠాత్తుగా వచ్చిన వడగళ్ల వాన దెబ్బతో నివాసాలపై కప్పులు కూలిపోవడంతో ప్రాణనాష్టం జరగకపోవడం గమనార్హం. ప్రకృతి బీభత్సంతో ముత్తారం గ్రామానికి చెందిన వడ్డేపల్లి నరసయ్యకు చెందిన ముడు ఎకరాల మామిడి తోట కాయలు నేల రాలి కన్నీరు మిగిలింది. తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని వేడుకున్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, మే 5, ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ మండల కేంద్రం జాగృతి ఉన్నత పాఠశాలలో 2001-2002 లో పదోతరగతి బ్యాచ్‌కు చెందిన 42మంది విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా చదువు నేర్పిన గురువులకు, శాలువాలు మెమొంటోలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండెకారి రవీందర్ రంగారావు, బిక్షపతి, శ్రీరామ్మూర్తి, రామకృష్ణలను ఘనంగా సన్మానం చేశారు. 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకొని ఆలింగనం చేసుకొని చదువులు నేర్చుకున్న తరగతి గదులను మొత్తం తిరిగి గతంలో జరిగిన వాటిని ఒక్కసారి నెమరు వేసుకున్నారు. ఒక్కొక్కరు వివిధ స్థాయిల్లో స్థిరపడి ఉన్నారు. ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం తప్పకుండా చేసుకోవాలన్నారు. విద్యార్థులు కూస సుమన్, సునిల్, రవి, యాదగిరి మదు, తిరుపతి, దేవేందర్, సురేష్, తానేష్, సాత్విక్, సుమలత, రాధిక, సౌజన్య, లత, మానస తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, మే 5, ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి మంద విష్ణు 10/10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అనంతరం విద్యార్థినిని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవేందర్ మాట్లాడుతూ పాఠశాలలో 73 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి వంద శాతం ఫలితాలు సాధించారన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. నిరుపేద విద్యార్థులు గురుకుల పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, లక్ష్మణ్, సత్యనారాయణ, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

చిన్నగూడూరు,మే5,ప్రభాతవార్త

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ జన్మదిన వేడుకలను ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలపార్టీ నాయకులు కేక్ కట్‌చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదగాని నగేష్, బత్తెం రమేష్, పిల్లి వీరన్న, జంపాల శోభ, జహంగీర్, జీవన్, ఉప్పలయ్య, శేఖర్, శ్రీకాంత్, శ్రీను, రఫి, భషీద్, రమేష్ తదితరులు ఉన్నారు.

# బలరాంనాయక్‌ను ఓదార్చిన బయ్యారం కాంగ్రెస్ నాయకులు

బయ్యారం,మే5,ప్రభాతవార్త



మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మాతృమూర్తి లక్ష్మిబాయి స్వర్గస్థులు కాగా ఆదివారం బయ్యారం మండలపార్టీ నాయకులు వారి స్వగృహం హన్మకొండకు వెళ్లి లక్ష్మి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బలరాంనాయక్‌ను ఓదార్చారు. ఎంపి అభ్యర్థిని పరామర్శించిన వారిలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు కంబాల ములసయ్య, కిషన్‌నాయక్, వీరారెడ్డి, రామునాయక్, గణేష్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, రవినాయాక్, రవి, పృధ్వి, గోవర్ధన్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# కారల్ మార్స్ చిత్రపటానికి నివాళులు

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త



కార్పొరేట్, దోపిడి అనుకూల, మనువాద, ఫాసిస్టు బిజెపిని దాని మిత్రబృందాన్ని ఓడించాలని మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. పట్టణంలో డివిజన్ నాయకులు అడ్డూరి రాజు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి ప్రపంచ కార్మిక వర్గ సిద్దాంత ప్రధాత కారల్ మార్క్ష 206వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద కారల్ మార్స్ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి ఆయన జీవితం విప్లవకృషిని కొనియాడుతూ వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ నెల 10న హన్మకొండ హంటర్‌రోడ్డు న్యూశాయంపేటలోని నందనార్ మాల కళ్యాణ వేదిక హాలులో మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నామని వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అధనయక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య ప్రారంభోపాన్యాసం చేసానతరని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ నాయకులు పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శి వరనగ సభ్యులు గడ్డం సదానందం, రాయల చంద్రశేఖర్, చిన్న చంనరదన్నలు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ మాస్‌లైన్ నాయకులు అడ్డూరి రాజు, ఏఐపికేఎస్ జిల్లా నాయకులు కుసుమ మల్లేష్, కోశాధికారి కత్తుల కొమురన్న, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు జవహర్‌లాల్‌నాయక్, డివిజన్ రాజేందర్, నజీరోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# స్లాబ్‌పై నుండి పడి వేటర్ మృతి

నెక్కొండ, మే 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఓ బిర్యాని షాప్‌లో పనిచేసే వేటర్ అర్ధరాత్రి ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుండి పడి మృతిచెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలోలకి వెళితే చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన దాసరి వీరయ్య పెద్ద కొడుకు దాసరి కుమార్ వేటర్‌గా పనిచేస్తూ ఆ షాపు వద్దనే ఉండేవాడు. అర్ధరాత్రి సమయంలో ప్రమదవశాత్తు స్లాబ్‌పై నుండి పడి తలపగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్‌ఐ మహేందర్ తెలిపారు. ఇట్టి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# బలరాంనాయక్‌ను పరామర్శించిన చిందిరాల

మహబూబాబాద్,మే5,ప్రభాతవార్త

మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తల్లి పోరిక లక్ష్మిబాయి గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు చిందిరాల జ్ఞానేశ్వర్ నాయకులతో కలసి ఆదివారం హన్మకొండలోని వారి స్వగృహానికి వెళ్లి లక్ష్మిబాయి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం బలరాంనాయక్‌ను ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, వీరవెల్లి రవి, నర్రా శ్రావణ్ తదితరులు ఉన్నారు.






నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# మాజీ ఎమ్మెల్యే పెద్దిని కలిసిన రాకేష్‌రెడ్డి

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త



వరంగల్-ఖమ్మం-నల్గొండ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏనుగుల రాకేష్‌రెడ్డి. అనంతరం అందుబాటులో ఉన్న ముఖ్య నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాంపై సమాలోచన చేయడం జరిగిందన్నారు.

# దోపిడి పీడలేని సమాజం కోసం పోరాడాలి

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త




దోపిడి పీడలేని సమసమాజం కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. ఆదివారం సిపిఐ సీనియర్ నాయకులు పంజాల చంద్రమౌళి ఏడవ వర్ధంతి సిపిఐ కాలనీ మాదన్నపేట రోడ్డు నర్సంపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్తూపం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్ జెండా ఆవిష్కరించారు. సిపిఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో రమేష్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల సమస్యల కోసం నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని కడవరకు నిబద్ధతతో నిలబడి పోరాడిన నిస్వార్ధ కమ్యూనిస్టు పంజాల చంద్రమౌళి అన్నారు. నిల్వ నీడలేని పేద ప్రజలకు సమీకరించి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేయించి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు సాధించి పేద ప్రజలకు పోడు భూములు పంచి కార్మిక వర్గానికి వేతనాలు పెంచి నిత్యం నర్సంపేట ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు సాగించి అనేక విజయాలు సాధించిన చరిత్ర పంజాల చంద్రమౌళికి ఉన్నదని ఆయన ఏ ఆశయం కోసం పోరాటం సాగించారో ఆ ఆశలను సాధించేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంభిసునతన్న ప్రజా వనయతిరేక విధానాలపై మత ఉన్మాదంపై పోరాటాలు సాగించేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, యాకయ్య, మియాపురం గోవర్ధన్, ఇల్లందుల సాంబయ్య, సిపిఐ నాయకులు గడ్డం నాగరాజు, వడ్లకొండ స్వామి, చిట్టి మమత సింగారపు శైలజ, హంస మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

దుగ్గొండి, మే 5, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన ఆదివారం లక్ష్మీపురం గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రైతు ముద్దం యుగేందర్ తన దుక్కిటెద్దును తీసుకొని వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తన మొక్కజొన్న చేనులో గడ్డిమేస్తున్న క్రమంలో దుక్కిటెద్దుకు ట్రాన్స్‌ఫార్మర్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతిచెందారన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. దుక్కిటెద్దు విలువ రూపాయలు 80వేలు అవుతుందన్నారు. దుక్కిటెద్దు మృతిచెందడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారన్నారు.

## జిల్లాలో ఉరుములు మెరుపులతో చిరుజల్లులు

**- పిడుగుపాటుకు యువకుడు, గేదెలు మృతి**

**- పలుచోట్ల విరిగిపడిన చెట్లు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లాలో గత వారం రోజులుగా ఎండలు తీవ్రస్థాయిలో ఉండడంతోపాటు వేడిగాలులు వీస్తున్న తరుణంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో ఒక్కసారిగా మార్పులతో ఈదురుగాలులు, ఉరుములు, పిడుగులతో చిరుజల్లులు పడ్డాయి. దీంతో జనగామ జిల్లాకేంద్రంతోపాటు పలు మండలాలు ఎండవేడిమి నుంచి కొద్దిగా ఉపశమనం లభించినట్లయ్యింది. కాగా, జిల్లాలోని రఘునాథపల్లి మండలం కోడూరులో పంటపొలాలవద్ద ఉన్న వారిపై పిడుగు పడడంతో దాసరి అజయ్ అనే యువకుడితోపాటు రెండుగేదెలు మృతిచెందగా పక్కనే ఉన్న యువకుడి తల్లి పిడుగుపాటునుంచి తప్పించుకున్నట్లు తెలిసింది. అలాగే లింగాలఘణపురం మండలం వెల్మజాల- సీతారాంపురం మధ్యలో ఈదురుగాలులకు పెద్దచెట్లు రహదారికి అడ్డంగా నేలకొరిగాయి.

## హోంగార్డు కుటుంబానికి రూ.1.35లక్షల ఆర్థికసాయం

*జనగామ టౌన్, మే 5 ప్రభాతవార్త :*



రోడ్డుప్రమాదంలో మృతిచెందిన హోంగార్డు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఏసీపీ అంకిత్‌కుమార్ సందర్శించి పరామర్శించారు. జనగామ పోలీస్‌స్టేషన్‌లో డ్రైవర్‌గా పనిచేసిన హోంగార్డు వారాల శ్రీనివాస్ దశదినకర్మ సందర్భంగా ఆదివారం ఏసీపీ అంకిత్‌కుమార్, జనగామ, రఘునాథపల్లి ఎస్ఐలు తిరుపతి, డి.నరేష్‌తోపాటు పోలీసు సిబ్బంది సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా సీఐ రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన రూ.1.35లక్షల ఆర్థికసాయంను జనగామ ఏసీపీ అంకిత్‌కుమార్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో జనగామ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వృద్ధుడి మృతి

*జనగామ టౌన్, మే 5 ప్రభాతవార్త :*



గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ బయట నెలకొంది. జనగామ ఎస్ఐ సృజన్ తెలిపిన వివరాల మేరకు... జనగామ రైల్వేస్టేషన్ బయట జ్యూస్‌సెంటర్ ముందు 70నుంచి 80సంవత్సరాల ఓ వృద్ధుడు మృతిచెందినట్లు తెలిపారు. కాగా, ఆ వృద్ధుడు ఆకుపచ్చరంగు లుంగీ, తెలుపురంగు గల నిండు చేతుల చొక్కా ధరించి ఉన్నాడని, అతడు తెల్లని గడ్డం కలిగి ఉన్నాడని, ఒకవేళ ఎవరికైనా వ్యక్తి ఆచూకి తెలిస్తే జనగామ ఎస్‌హెచ్‌ఓ 8712685202 లేదా జనగామ ఎస్ఐ 8712685260 / జనగామ పోలీస్‌స్టేషన్ 8712685032 నంబర్లకు సమాచారం అందించాలన్నారు. వృద్ధుడి మృతదేహాన్ని జనగామ జిల్లా ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరచడం జరిగిందని తెలియచేశారు.

## అకాల వర్షంతో అపార నష్టం

*రఘునాథపల్లి, మే 5 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో ఆదివారం సాయంత్రం వర్షంతో పాటు ఈదురుగాలులు వీచాయి. దీంతో మండలంలోని కంచనపల్లి, గబ్బెట, కోడూరు, కోమల్ల గ్రామాలతో పాటు ఆయా గ్రామాలలో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వడ్లు స్వల్పంగా వర్షానికి తడవగా, మామిడి రైతులకు నష్టం జరిగింది. కంచనపల్లిలో గ్రామంలో కూరెల్లి నర్సయ్య ఇంటి రేకుల కప్పు ఈదురుగాలులకు లేచిపోవడంతో నిలువ నీడలేకుండా పోయింది. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## కార్పొరేటర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*పోచమ్మ మైదాన్, మే 05 ప్రభాతవార్త*



వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలోని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవిపై ఇటీవల మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. కాగా ఆయన బెయిల్‌పై శనివారం పరకాల సబ్‌జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం వారి నివాసానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బతో మరో వ్యక్తి మృతి

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*

బుట్టాయిగూడెం గ్రామపంచాయతి కొత్తూరు గ్రామనికి చెందిన కావిరి జంపయ్య 57 అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందినాడు .కుటుంబ సభ్యుల వివం~ ల ప్రకారం జంపయ్య ఆరుబయటకు వెళ్లివచ్చి,అప స్మారక`సితి లో కి వెళ్లి మృతి చెందినాడని అన్నారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం అదుకొవాలని భాధితుని భార్య ప్రభుత్వన్ని వేడుకున్నారు.

## దేవాదుల పంపుహౌజ్‌లో చోరి

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*



కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల పంపుహౌజ్ వద్ద గత రెండు రోజుల క్రితం అర్ధరాత్రి దొంగలు భిభొత్సవం సృష్టించారు.పంపు హౌజ్ సిబ్బందిని కత్తులతో బెదిరించి రాగి తీగను దొంగిలించారని స్థానిక యస్ ఐ సురెశ్ తేలిపారు.దొంగల అచూకి తెలిపిన వారికి 10000 రుపాయల బహుమతి ఇవ్వబడుతుందని అన్నారు.

## గంజాయి పట్టివేత,కేసు నమోదు : ఎస్సై మౌలానా

*బయ్యారం, మే 5, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న అనుమానిత వ్యక్తి వద్దనుండి గంజాయిని పట్టుకుని నిందితునిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై మౌలానా తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.....మండల కేంద్రంలోని డిసిసిబి బ్యాంక్ వద్ద ప్రధాన రహదారిపై ఆదివారం పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా,ఓ వ్యక్తి అనుమానితంగా తెల్లని భస్తాను పట్టుకుని హాడావుడిగా వెళ్తున్న క్రమంలో అవ్యక్తిని పట్టుకుని విచారించగా తత్తరపాటు పడటంతో భస్తాను పరిశీలించిగా భస్తాలో చింతపండును ఉంచి చింతపండు మద్యలో గోదుమరంగు ప్లాస్టిక్‌టేపుతో చుట్టబడిన 5ప్యాకెట్లలో గంజాయి ఉన్నట్లు నిర్ధారించి,సంబందిత సంచులను తూకం వేయగా 9.560గ్రామలు గంజాయి ఉందన్నారు.ఈ క్రమంలో నిందితునిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కారక్రమంలో పోలీసు సిబ్బంది రంజిత్, అనీల్,రమేష్,పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



**జనగామ వార్త**

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## బిఆర్ఎస్ పార్టీకి రామాచారి రాజీనామా

*వెంకటాపూర్, మే 5, ప్రభాతవార్త :*



బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు వెంకటాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కూరేళ్ల రామాచారి ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రామా చారి మాట్లాడుతూ తెలంగాణ ఉ ద్యమ సమయంలో క్రియాశీల కంగా వ్యవహరిస్తూ, పార్టీ మండల అధ్యక్షుడిగా రెండు సార్లు పనిచేసి, జిల్లా రైతు బంధు సమన్వయ కమిటీ సభ్యుడిగా కొనసాగుతూ, పార్టీ చేదోడు వాదోడుగా ఉంటూ, పార్టీలో క్రియాశీలకంగా పని చేశానని తెలిపారు. ములుగు నియోజకవర్గంలో ఇంచార్జీల పని తిరు నచ్చక, పార్టీలో గ్రూపు తగదాలు నచ్చకనే పార్టీకి రాజీనామా చేస్తున్నానని రామాచారి స్పష్టం చేశారు. వీలైనంత త్వరలో భవిశ్యత్తు కార్యాచరణతో పాటు, ఏ పార్టీలో చేరబోయేది త్వరలోనే తెలియజేస్తానని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో తనకు సహకరించిన నాయకులకు, యువతకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీకి ఎంపీపీ రాజీనామా

*వెంకటాపూర్, మే 5, ప్రభాతవార్త :*



బిఆర్ఎస్ పార్టీకి వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ దంపతులు ఆదివారం పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి ఎంతగానో పా టుప`డ్డామని అన్నారు. మ ండలంలోని పార్టీ కార్యకర్తలను కుటుంబస ˇభ్యులుగా భావించి కంటికి రెప్పలా కాపాడుకున్నామని తెలి పా రు. బిఆర్ఎస్ పార్టీలో గ్రూపు తగదాల కారణంగా తాము పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని వారు తెలిపారు.

## పిడుగుపడి రైతు మృతి

*ఏటూర్‌నాగారం,మే 5, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో పిడుగుపడి రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని 1వ వార్డుకు చెందిన బాస బుల్లయ్య (50) తండ్రి పాపయ్య. అనే రైతు ఆదివారం సాయంత్రం భారీ ఉరుములతో కూడిన ఈదురు గాలులు వీయడంతో వర్షం పడుతుందని తన మిర్చి కళ్లం వద్ద మిర్చి తడస్తుందని తన కుమారుడు శివతో కలిసి మిర్చిపై బరకం కప్పేందుకు కళ్లం వద్దకు వెళ్లగా, భారీ ఉరుములు, మెరుపులు రావడంతో పిడుగు పడి బుల్లయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

# ప్రభుత్వ దవాఖానాలు ముద్దు, ప్రైవేట్ దవాఖానాలు వద్దు

**మొదటి పేజి తరువాయి :**

ప్రభుత్వ ధవాఖానాలు ముద్దు.. ప్రైవేట్ దవాఖానాలు వద్దు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధాకారిణి కళావతిబాయి అన్నారు. ఆదివారం వార్తి దినపత్రిక విలేఖరితో మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ధవాఖానాల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేందుకు విస్తృతంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కలిపి గత యేడాది ఏప్రిల్ 2023-మార్చి 2024 వరకు సాధారణ ప్రసవాలు 2651కాగా, సిజేరియన్‌లు 7102 ప్రసవాలు కాగా ఈ జిల్లా మహిళలు ఇతర జిల్లాల్లో 263 ప్రసవాలు అయ్యాయని మొత్తంగా 10016 ప్రసవాలు అయినట్లు తెలిపారు. అదేవవిధంగా ఈ యేడాది ఏప్రిల్ నెలలో సాధారణ ప్రసవాలు 504 కాగా, సిజేరియన్ అయినవి 366 మొత్తం 870ప్రసవాలు అయినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు, నిపుణులైన వైద్యులు ఉండడం వలన ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరుగుతున్నాయన్నారు. అదేరీతిలో కొనసాగించి సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా మహిళల్లో అవగాహన పెంచాలని ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు సూచించారు. మహిళలు మొదటి కాన్పు సాధారణ ప్రసవం జరిగితే రెండవ కాన్పు కూడా సాధారణ ప్రసవం ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగే అవకాశం ఉందన్నారు. శిశువు జన్మించిన వెంటనే తల్లి మురుగు పాలు ఇవ్వడం వలన శిశువు ధృఢంగా ఉండడమే కాకుండా జ్ఞాపకశక్తి అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. పెరుగుతున్న కాలానికి అనుగుణంగా నూతన వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయని అన్ని ఆసుపత్రుల్లో అవి అందుబాటులో ఉన్నా యని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ప్రభుత్వ ఆసు పత్రుల్లో వైద్యులు 24గంటలు అందు బాటులో ఉంటారని గర్భిణీ స్త్రీలు తమకు సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు, సలహాలు తీసుకోవాలని, వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.



**-గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యమైన శిశువు కొసం పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఎక్కువగా మొదటి ఆరు నెలల్లో పండ్లు, ఆకుకూరలు, మాంసం, చేపలు తదితర ప్రొటిన్లు ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు మొదటి ఆరు నెలల వరకు నెలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించు కోవాలని, 7,8 నెలల్లో నెలకు రెండుసార్లు చేయించు కోవాలని, 9నెలకు వచ్చేసరికి వారానికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు వాహనాలు నడపడం చేయరాదన్నారు. రాత్రి వేళ 8నుండి 10గంటల వరకు నిద్రించాలని, పగలు ఒక గంట విశ్రాంతి తీసుకోవాలన్నారు. గర్భిణీ తీసుకునే ఆహారం పిల్లవాడి బరువుపై పడే అవకాశం ఉన్నందున గర్భిణి 300కాల్యలరీల శక్తిగల ఆహారాన్ని అధనంగా తీసుకోవాలన్నారు. జిల్లాల్లోని వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కోరారు.

# ప్రజలు ఏ విధమైన ప్రలోభాలకు లొంగకూడదు

**రాఘవరెడ్డిపేటలో కార్డెన్ సర్చ్**

**భూపాలపల్లి డి.ఎస్పి పి. సంపత్‌రావు**

*టేకుమట్ల, మే 04, ప్రభాతవార్త*

ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డి.ఎస్పి పి సంపత్ రావు సూచించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డిపేట గ్రామంలో టేకుమట్ల ఎస్సై గోగికారి ప్రసద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్డెన్ సర్చ్‌లో భాగంగా అన్ని ఇండ్లలో సోదాలు నిర్వహించారు. అందులో భాగంగా నెంబర్ ప్లేట్ లేని నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, 17 మోటర్ సైకిళ్లపై జరిమానా విధించడం జరిగింది. 10 లీటర్ల గుడుంబా స్వాధినం చేసుకొని అంగిడి పద్మ బూర్నపల్లి గ్రామస్తురాలు పై కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి భూపాలపల్లి డిఎస్పి సంపత్‌రావు హాజరై మట్లాడుతూ ఈ నెల 13న జరగబెయే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించి ఇండ్లను సోదాలు చేయడం జరిగిందని, ప్రజా స్వామ్యంలో ప్రతి



ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని, ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు ప్రలోభాలకు లోనవ్వ కూడదని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియో గించుకోవాలని భూపాలపల్లి డిఎస్పి పి సంపద్‌రావు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లేష్ యాదవ్, చిట్యాల ఎస్సై శ్రివణ్‌కుమార్, మొగుళ్ళపల్లి ఎస్సై అశోక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# భయకంపితులను చేసి కుండపోత వర్షం

**మొదటి పేజి తరువాయి :**

తలుపులు తెరిచి చూడగా గాలిదుమారం, పిడుగులు, రాళ్ళ వర్షం కురుస్తుంది. దీంతో ప్రజలందరూ ఇండ్ల నుంచి బయటకు రాకుండా భయాందోళనకు గురయ్యారు. వర్షం కురవడంతో కరెంటు పోయి, మధ్యాహ్నామే కారు చీకటిగా నెలకొంది. ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. 3నుంచి 4 గంటల వరకు రాళ్ళతో కూడిన పిడుగుల



వర్షం కురవడంతో రోడ్లపై వరద నీరు కురిసింది. గ్రామాల్లో అక్కడక్కడ గడ్డి గుడిసెలు అతలాకుతలం అయ్యాయి. గుడిసెల నుంచి బయటకు వచ్చి కేకలు వేయసాగారు. చలి పిడుగులు చెట్లపై వేయడంతో మొదలు నుంచి చివరి వరకు మంటలు లేసాయి. సమీప ఇండ్ల వారు ఆ దృశ్యాన్ని చూసి భయాందోళనకు గురయ్యారు. మళ్ళీ గంట వ్యవధిలోనే ఐదు గంటల నుంచి 20 నిమిషాల పాటు గాలిదుమారంతో వర్షం కురిసింది. రెండు దఫాలుగా కురిసిన వర్షంతో ప్రజలు అతలాకుతలం అయ్యారు. ఏజెన్సీ ప్రాంతం



అయిన తాడ్వాయి మండలంలో ఉన్నట్టుండి వర్షం కురవడంతో నార్లా పురం, మేడారం, లింగాల, ఏరియాలలో సైతం పిడుగుల వర్షంతో గిరిజన ప్రజలు, రైతులు ఇబ్బం దులు పడ్డారు. మేత కోసం వెళ్ళిన పశువులు సైతం అడవిలో చెల్లా చెదురుగా పారి పోయాయి.



## వాన చినుకుతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు

**-జిల్లాలో పలు చోట్ల అకాల వర్షాలు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే5,ప్రభాతవార్త*

గత కొన్ని రోజులుగా రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు ఆదివారం సాయంత్రం కురిసిన వర్షంతో కొంత ఊపిరి పీల్చుకున్నట్లైంది. గత రెండు,మూడు రోజుల క్రితం వరకు జిల్లాలో 47డిగ్రిలకు పైగా ఉష్ణోగ్రతలు పెరుగడంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఈ నేపథ్యంలో కురిసిన వర్షంతో కొంత ఉప శమనం లభించింది. మట్టివాసనతో పుల కరించి పోయారు.

## అభివృద్ధి పథకంలో ఆశ్రమ స్కూళ్ళకు ప్రగతి బాటలు

**-క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు,**

**ఎదిగేందుకు మెరుగైన వైద్యం**

**-పాఠశాల అభివృద్ధికి చేయూతనిస్తున్న అధికారులు**

**-నిర్వహకుల కృషితోనే పాఠశాలకు వన్నె తెస్తున్న విద్యార్థులు**

**-హెచ్‌డబ్ల్యూవో కృషి మరువలేనిదని**

**జిల్లా స్థాయి అధికారులు ప్రశంసలు**

**-పాఠశాల అభివృద్ధిలో బాగుందని మండల**

**స్థాయి అధికారులు అభినందన**

*మేడారం, ప్రభాతవార్త :*



అభివృద్ధి పథంలో ఈ ఆశ్రమ పాఠశాలకు ప్రగతి బాటలు వేస్తున్నారు. జిల్లాలోని మూడు ఆశ్రమ హై స్కూల్‌లు ప్రశంసలు అందుకున్నాయని అధికారుల ద్వారా తెలిసింది. ఇందులో ప్రథమ స్థానంలో తాడ్వాయి ఆశ్రమ హై స్కూల్ నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందంటున్నారు. ఈ పాఠశాలలో చదువుకుని విద్యార్థులు క్రమశిక్షణ జాతీయ క్రీడలో రాణించడం ఇటీవల జరిగిన పది ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత పొందడం ఈ పాఠశాల నిర్వహకులు ఎంత పట్టుదలతో పనిచేస్తున్నారో, అదేస్థాయిలో కీర్తి ప్రతిష్టలు పొందుతున్నారు. ఇటీవల పాఠశాలను సందర్శించిన రాష్ట్ర అబ్జర్వేషన్ టీంలు పరిశీలన చేసి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. విద్యాభోధన మెరుగ్గా ఉండి విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు స్థానిక వైద్యులు వైద్యం చేస్తున్నారు. విద్యార్థుల పట్ల హెచ్‌డబ్ల్యూవో ఎల్లవేళలా శ్రద్ధ చూపడం ఎంతో బాగుంది. హెడ్మాస్టర్ కూడా పాఠశాలను పట్టుకుని ఉండడం జరుగుంది. ఆహారం సమకూర్చే సమయంలో ఆహారాన్ని పరిశీలించి మంచిగా తినాలని నిర్వహకులు చెప్పడంతో సరిపోయే విధంగా విద్యార్థులు తినే దాక వెంట ఉంటారు. ఈ విషయాన్నంత అబ్జర్వేషన్ టీం అధికారులు పరిశీలనలో వెల్లడైంది. మండల అభివృద్ధి అధి కారులు, ఎంపీడీవో తహసిల్దార్ సైతం పాఠశాల పనిదినాలలో సంద ర్శించారు. తాడ్వాయి పాఠశాల నిర్వహకుల పట్టుదల ఎంతో బాగుంది. ఉదయమే వెళ్ళి సాయంత్రం వరకు పాఠశాలలోనే ఉండడం విద్యార్థులతో మాట్లాడడం ఎంతో గొప్పగా అనిపించిందని అన్నారు. కొత్తగా వచ్చిన ఎంపీడీవో సైతం ఒక నాడు ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. క్రమశిక్షణ, పచ్చని చెట్ల కింద పిల్లలు చదవడం యూనివర్సిటీని తలపించే విధంగా ఉందన్నారు.

## నేటినుంచి కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, మే 5 ప్రభాతవార్త :*

కేయూ పరిధిలోని రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు నేటి (సోమవారం) నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి తెలిపారు. బీఏ, బీకాం, బీజడ్‌సీ, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీ ఒకేషనల్, బీఏ లిటరేచర్ వంటి పరీక్షలలో మొత్తం విద్యార్థులు 1,71,115మంది 123పరీక్షా కేంద్రాలలో పరీక్షకు హాజరవుతారని వారు తెలిపారు. ఈ పరీక్షలు వరంగల్ జిల్లాలోని 44పరీక్షాకేంద్రాలలో, ఖమ్మం జిల్లాలోని 30పరీక్షా కేంద్రాలలో ఆదిలాబాద్ జిల్లాలోని 49పరీక్షా కేంద్రాలలో, ఖమ్మం జిల్లాలోని 30పరీక్షా కేంద్రాలలో, ఆదిలాబాద్ జిల్లాలోని 49పరీక్షా కేంద్రాలలో ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5గంటల వరకు జరుగుతాయని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.తిరుమలదేవి తెలిపారు. మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో చూడాలని వారు తెలిపారు.